ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 24 జులై, 2024 | పేజీలు : 6

## జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి కృషి



3లో

# నాణ్యత నవ్వుల పాలు..

**ఏడాదికాలంలోనే బయటపడ్డ లోపాలు..నాసిరకంగా కలెక్టరేట్ నిర్మాణ పనులు.. ఊడిపడిన పిఓపి సీలింగ్**





**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** గత ప్రభుత్వ హాయా ంలో నిర్మించిన సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణ నాణ్యత నవ్వులపాలు అయ్యింది. ఏడా డి కాలంలోనే నిర్మాణ లోపాలు బయటపడ్డాయి. నాటి పాలకులు, గుత్తేదారులు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించ కుండా పనులు చేపట్టారన్నది తేటతెల్లమైంది. మంగళ వారం కలెక్టరేట్ కార్యాల యంలో రెండవ అంతస్థులో పిఓపి సీలింగ్ ఒక్కసారిగా కూప్పకూలింది. ఈ సమ య ంలో ఎక్కడ ఎవ్వరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇదిలా ఉంటే భవనం నాణ్యతలోపంతో వర్షం కురిసిన ప్పుడేల్లా గోడలు నిమ్ము వచ్చి నీళ్లు కారుతున్న పరిస్థితి ఉంది. ఏడాది కాలం కాక ముందుకే నాసీరకం పనులు బయటపడడంతో ప్రజా ధనం ఎంత నొక్కి నిర్మాణం చేపట్టారో.. అందుకే ఇలా అయిందంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణాకు అన్యాయం

### పెదన్న పాత్ర పోషించమంటే ఇంత దుర్మార్గమా ఎంఎల్‌ఏ బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ :** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణాకు ఎలాంటి నిధులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని, పలు మార్లు రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి బడ్జెట్ నిధులు కేటాయించిపెద్దన్న పాత్ర పోషించాలని కోరగా బడ్జెట్ లో తెలంగాణ పేరు కూడా వినపడకుండా మోదీ కుట్ర చేశారని ఎంఎల్‌ఏ బాలునాయక్ అన్నారు. కేవలం మోదీ మిత్ర రాష్ట్రాల కోసం బడ్జెట్ కేటాయించినట్లు ఉందని తెలంగాణ ప్రజల సహనాన్ని చేతగాని తనంగా అనుకోవద్దని బడ్జెట్ సవరించి తెలంగాణకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



### రాష్ట్రానికి మొండి చేయి: మాజీ ఎంఎల్‌ఏ రవీంద్రకుమార్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపారని, బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. 8 మంది ఎంపిలను తెలంగాణ బిజెపికి ఇస్తే రాష్ట్రానికి బడ్జెట్‌లో 8 రూపాయలు కూడా కేటాయించకపోవడం పట్ల బిజెపి నేతలు ఆలోచించాలని అన్నారు. కేవలం బిజెపి ప్రధాని మోదీ కుర్చీ కోసం సహకరించిన ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ కేటాయించినట్లు ఉందని, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బాధ్యత వహించి రాజీనామా చేయాలని రవీంద్రకుమార్ డిమాండ్ చేశారు.

### పునర్విభజన చట్టం తెలంగాణకు వర్తించదా : పల్లా నర్సింహారెడ్డి

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌తో పాటే అవకాశాలు ఉంటాయని కేవలం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణను అన్యాయం చేశారని రాష్ట్రంలో సైతం 9 వెనుకబడిన జిల్లాలున్నాయని వాటికి బడ్జెట్ కేటాయించకపోవడం దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంలో బిజెపి తెలంగాణ పట్ల వివక్ష చూపుతుందని, తెలంగాణ ప్రజలు బిజెపికి 8 ఎంపిలనిస్తే తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేశారని అన్నారు. ఇది రాజకీయ ప్రేరేపిత బడ్జెట్ తప్పా, ప్రజల బడ్జెట్ కాదని అన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయాలి



### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/చివ్వెంల/మోతె:** విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవార చివ్వెంల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వి ద్యార్థుల హాజరు పట్టికను పరిశీ లించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని చూ శారు. విద్యార్థులు ఏఏ సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్నారో ఉపాధ్యాయులు గుర్తించి వా రిని మెరుగుపర్చాలన్నారు. ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని చెప్పారు.

**మోతె మండలంలో :** మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డుల తరువాయి 6లో

# గంజాయి విక్రయదారుడు అరెస్టు

వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రవి



# స్మిత సభర్వాల్‌పై క్రిమినల్ కేసు నమోదుచేసి సస్పెండ్ చేయాలి తీసుకోవాలి

**ప్రజాపక్షం/పాలకవీడు :** దేశవ్యాప్తంగా దివ్యాంగుల మనోభవాలు దెబ్బతినేలా కామెంట్ చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్‌పై ఆర్‌పిడి 2016 చట్టం ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి ఆమెను వెంటనే సస్పెండ్ చేయాలని విజెపిసి జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా కార్యదర్శి మీసాల ఉపేందర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీస్ నియమాకాల్లో దివ్యాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు అవసరం లేదని రాజ్యాంగాన్ని దిక్కుదిరించిన ఆమె రాజ్యాంగం కల్పించిన ఉన్నత ఉద్యోగానికి రాజీనామా చేయాలన్నారు ఎవరూ కూడా రిజర్వేషన్ కోసం దివ్యాంగులు కారని,వైకల్యం శక్తి సామర్థ్యాల మీద ప్రభావతం శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్,ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత సూదిని జైపాల్‌రెడ్డి, సుధాచంద్రన్,లూయిస్ బ్రెయిలీ,సురేష్,అద్వానీ,రామభద్రచార్య లాంట ఎంతో మంది దివ్యాంగులు వివిధ రంగాల్లో విశేష సేవలందించి నిరూపించారని వారందరి జీవిత చరిత్రలు తెలుసుకోవాలని సూచించారు.ఐఏఎస్‌ఎగా సుదీర్ఘ అనుభవం ఉన్న దివ్యాంగుల మనోభావాలు దెబ్బతినేలా కామెంట్ చేస్తే దివ్యాంగులు ఎంత బాధపడతారో ఆలోచించకుండా మాట్లాడటం, సమర్థించుకోవడం ఆమె విజ్ఞతకే వదలివేస్తున్నామన్నారు.స్మితా సబర్వాల్ వెంటనే తన మాటలు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేద కుటుంబానికి బియ్యం అందచేత



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పేద కుటుంబానికి చెందిన వల్లపుదాసు శ్రీనివాస్ ఆయన తల్లి దుర్గమ్మకు విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరం ఛైర్మన్, సామాజిక వేత్త ధీరావత్‌హన్యానాయక్ మంగళవారం 25కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందచేశారు. ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన శ్రీనివాస్ ఇటీవల పక్షవాతానికి గురై కాళ్లు, చేతులు పడిపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. విష యం తెలుసుకున్న హన్యానాయక్ తనవంతు బాధ్యతగా సరుకులను అందచేసి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సిబ్బంది పరిష్కరించాలని ఎంపీడీవో శేషగిరి శర్మ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో అంగన్‌వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం, పాఠశాల, పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మురుగు కాల్వల్లో పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఆశా వర్కర్లు గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికాహారం, గుడ్లు, బాలామృతం, పాలు సక్రమంగా పంపిణి చేయాలన్నారు.

## వసతి గృహాలు తనిఖీ




**ప్రజాపక్షం/మర్రిగూడః** మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి వసతి గృహాలను డాక్టర్ కానుగుల దీపక్, ఆశా వర్కర్లు, సిస్టర్లతో, మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపక్ మాట్లాడుతూ వంట గదులు, బాత్రూమ్స్, లెట్రిన్, శుభ్రపరుచుకోవాలని లేని పక్షంలో అంటూ వ్యాధులు ప్రబలు తా అని గ్రామపంచాయతీ సిబ్బందికి తెలిపారు. వీరి వెంట డాక్టర్ సుమన్, ఆశా వర్కర్లు హాస్పిటల్స్ సిబ్బంది ఉన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన కామ్రేడ్ నల్పరాజు చిన్న లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో మరణించారు. మంగళవారం బంగారిగడ్డ సిపిఐ నాయకులు మృతుడు నల్పరాజు చిన్న లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి 22,500 రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, బంగారిగడ్డ మాజీ సర్పంచ్ బోయపల్లి బిక్షమయ్య, కర్నాటి వెంకటేశం, బంగారిగడ్డ సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లె నర్సింహ్మా, పల్లె శంకరయ్య , జక్కలి పరమేష , తలారి ముత్తయ్య, కాటపల్లి శ్రీను, కొండ్రెడ్డి సాయి కుమార్ ,సుంకరి లింగంగౌడ్, కొండ్రెడ్డి రమేష్, బోయపల్లి దశరథ , నల్పరాజు శివకుమార్ పాల్గొన్నారు.

## నేడు సాగర్‌పోలీస్ స్టేషన్‌లో ‘మీట్ యువర్ ఎస్‌పి’



**ప్రజాపక్షం/నందికొండః** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్య పరిష్కరించే దిశగా నేడు నాగార్జున సాగర్ పోలీస్ స్టేషన్లో ఉదయం 10 గంటలకు మీట్ యువర్ ఎస్‌పి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారని సాగర్ సిఐ బీసన్న, ఎస్‌ఐ సంపత్ గౌడ్ తెలిపారు. బాధితుల ఫిర్యాదులను పోలీస్ స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందుకు బాధితులకు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ సాగర్ పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉంటారని తెలిపారు.ఆయా మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల కొరకు జిల్లా ఎస్పి ని స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



**ప్రజాపక్షం/మునుగోడు :** మునుగోడు మండలం సింగారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలకు పైగా పనిచేసి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు ధనభార్గవి, ఉపాధ్యాయులు కృపమ్మ, రవీందర్ రెడ్డి, నాగేశ్వరరావు, విజయభాస్కర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయుడు నరేందర్‌ల ఆధ్వర్యంలో గ్రామస్థులు, విద్యార్థులు మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలలో చదువుకుంటున్నవిద్యార్థులందరికీ బ్యాగులను అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోక శ్రీలత, గుంటుక సతమ్మ, గ్రామస్థు లు కుంభం చెన్నారెడ్డి, పోగుల ప్రకాష్, జిల్ల వెంకన్న, ఉప్పునూతల చిన వెంకన్న, ఇండ్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పండ్ల మొక్కలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** రైతులకు అందుబాటులో పండ్ల మొక్కలైన బత్తాయి, నిమ్మ మొక్కలు ఉన్నట్లు కొండమల్లేపల్లి ఉద్యానవన పరిశోధకుడు డా. రాజాగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామం వద్ద ఉన్నటువంటి ఉద్యానవన పరిశోధన కేంద్రంలో రంగాపురి, సాత్పరి బత్తాయి 15వేల మొక్కలు అందుబాటులో ఉన్నట్లు ఒక్కో మొక్క ధర రూ. 110 అని అన్నారు. నిమ్మరకాలైనటువంటి పొట్లూరి సెలక్షన్, బాలాజి అనే రెండు రకాలైన నిమ్మ మొక్కలు ఉన్నాయని ఒక్కో నిమ్మ మొక్క ధర రూ. 50 అని తెలిపారు. పండ్ల తోటలను సాగు చేసే రైతులు నేరుగా పరిశోధన కేంద్రానికి వచ్చి రికార్డులో తమ పేర్లను నమోదు చేసుకొని తీసుకోవచ్చని తెలిపారు. దళారులను నమ్మి నాణ్యత లేని మొక్కలను కొనవద్దని సూచించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి ప్రతి సంవత్సరం రైతులు వచ్చి నాణ్యమైన మొక్కలు తీసుకువెళ్తారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే మొక్కలను ఇస్తామని ఆయన తెలిపారు.

## నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత




**ప్రజాపక్షం/పాలకవీడు :** మండలంలోని డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ కాలనీలోని డిజిసిఎల్ కంపెనీ తరపున మన్సూర్‌అలీ నడుపుతున్న కిరాణం షాపును పాలకవీడు ఎస్ఐ లక్ష్మి నర్సయ్య మంగళవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీలో రూ.11వేల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు లభించగా వాటిని స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.తనిఖీ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కెటిఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను బుధవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నందున పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు మంగళవారం కోరారు.

## ఆంజనేయస్వామికి పంచామృతా అభిషేక పూజలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామివారికి మంగళవారం ఆలయ అర్చకులు హరీష్ కుమార చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి పంచామృతాభిషేకం,108 తమలపాకులచే ఆకుపూజ,గంధ సింధూరం ,పానకం,వడపప్పు,పండ్లు, నారికేళము,పులిహోర,వడమాల,ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్ రావు,కూన్‌రెడ్డి మీనారెడ్డిధనలక్ష్మి,కోదాటి వెంకటరమణారావు ఝాన్సీ రాణి, నరసింహ రెడ్డిఆదిలక్ష్మి,సురబి సైదులు,కాల్వ రాంబాబు,బాలబోయిన వెంకన్న,ఆలయ సిబ్బంది గోవింద రెడ్డి,కిరణ్ గౌడ్ రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ సేవాసంఘం నాయకుల సమావేశం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** పట్టణంలో మండల నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ హెయిర్ సెలూన్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గొట్టపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా నాయీ బ్రాహ్మణ కుటుంబం పట్టణంలో ఏర్పాటు చేయనున్న కార్పొరేట్ హెయిర్ సెలూన్‌వలన వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న నాయి బ్రాహ్మణ కుటుంబాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. ఆర్థికంగా బలపడిన వారు కార్పొరేట్ హెయిర్ సెలూన్ మానుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో లక్ష్మి నారాయణ,ఇటుకూరి నాగరాజు,ఉపేందర్,రమేష్,మొగరాల వాసు, మొగరాల సత్యనారాయణ,కాపర్తి శ్రీను,రాచమల్ల కృష్ణ, మేడిపల్లి నాగయ్య, మల్లయ్య, నాగరాజు, సతీష్, శివ, వీరబాబు, వెంకన్న, నాగరాజు, కార్తీక్,హరీష్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై పిఆర్‌టియు అలుపెరగని పోరాటం



ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి: ఉపాధ్యాయ సమస్యలపై పిఆర్టియు అలుపెరుగని పోరాటం చేస్తుందని ఆ సంఘం అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్ అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వంద శాతం సభ్యత్వం నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్505,538 ద్వారా గతంలో ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి ఎంతో మందికి ప్రయోజనం చేకూర్చుందని తాత్కాలికంగా అవి ఆగిపోయిన తిరిగి అతిత్వరలోనే మళ్లీ అట్టి జీవోలను అమలు పరచుటకు అలుపెరుగని కృషి పి ఆర్ టి యు చేస్తుందన్నారు.ఉపాధ్యాయ సంక్షేమమే ఏకైక జెండాగా పని చేసే ఏకైక సంఘం పి ఆర్ టి యు మాత్రమే అని అన్నారు.ముందుగా పిఆర్టియు కృషితో సాధించిన సమస్యలను ఉపాధ్యాయులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు తరాల పరమేష్ యాదవ్,పీఏపల్లి మండల అధ్యక్షుడు కేతవత్ మూనా,కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు వసికర్ల రమేష్,కట్టంగూరు మండల ప్రధాన కార్యదర్శి గోపి, అంజయ్య తదితరులు ఉన్నారు.

## కరాటేలో అమన్ ప్రతిభ



ప్రజాపక్షం/నాంపల్లి : హైదరాబాద్‌లోని కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలలో పట్టణానికి చెందిన ఎస్‌కే అమన్ అండర్10 విభాగంలో ప్రతిభ చాటి ప్రథమ బహుమతిని గెలుపొందారు. అమన్ ప్రస్తుతం చండూరు లోని ప్రైవేట్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. జాతీయ స్థాయిలో సత్తా చాటిన అమన్‌ను కరాటే కోచ్ షంషీర్, తల్లితండ్రులు రాఫ్ జుబేదాలను పాఠశాల యజమాన్యం అభినందించారు.

## మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని బిజెవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. మూడు జూనియర్ కళాశాలలు ఉన్న మండలంలో ప్రతి సంవత్సరం వంద సంఖ్యలో విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసి పై చదువుల నిమిత్తం హైదరాబాద్, దేవరకొండ, మాల్, నల్గొండ లాంటి దూర ప్రాంతాలకు వెళ్ళి చదువుకోలేక ఎంతో మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బిజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చెపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు, పోలగోని శ్రీకాంత్, కార్యదర్శి కోటేష్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, శివగౌడ్, సైదులు, శ్రీకాంత్, సాంబశివ, శంకర్, సీతారం, ధరమ్‌సింగ్, స్వామి, మహేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ: జాలే నర్సింహారెడ్డి



ప్రజాపక్షం/చందంపేట: ప్రతి రైతు కుటుంబానికి రైతు రుణమాఫీ జరుగుతుందని పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి అన్నారు. మంగళవా రం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని, లక్ష లోపు రుణమాఫీ ఉన్నవారు కొంత మందికి కాలేదని ఎక్కడికి వెళ్ళి రిస్క్ తీసుకోకుండా రైతులకు సమస్య వస్తే వ్యవసాయ అధికారులను అడగాలని తెలిపారు. లక్ష లోపు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని, లక్షల పైన ఉన్న రైతులకు రెండో విడతలో రుణమాఫీ జరుగుతుందని రైతులు ఎటువంటి అసత్య ప్రచారాలను నమ్మెదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరుగుతుందని ప్రతి రైతుకు రుణ మాఫీ జరుగుతుందని ప్రతి రోజు వ్యవసాయ అధికా రులు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. రైతుల కు ఎటువంటి సమస్య వచ్చినా అధికారుల వద్దకు వెళ్ళి సమస్యలను చెప్పి సరిచేసుకోవాలని సూచించారు.

## నూతన ఎన్‌సిసి క్యాడేట్లకు శిక్షణ



ప్రజాపక్షం/నందికొండ:నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఎన్‌సిసిలో నూతనంగా ఎంపికైన క్యాడేట్లకు హవల్దారులు మణిదీప్ సింగ్, ఇబ్రహీంలు మంగళవారం పాఠశాలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈశిక్షణలో భాగంగా విద్యార్థులకు ఎన్‌సిసిలో ఏ విధంగా క్రమశిక్షణతో మెలగాలో అనే అంశాలను విద్యార్థులకు వివరించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ ఎన్ సీసీ క్యాడేట్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్సిసి అంటే క్రమ శిక్షణకు మారుపేరని ఈ శిక్షణ ద్వారా ఎన్సిసి సర్టిఫికెట్ పొందితే ఉన్నత విద్యలో, అదేవిధంగా ఉద్యోగాలలో రిజర్వేషన్లు పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని గంగోరిగూడం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో నోట్ బుక్స్ ,బ్యాగ్స్ ,పెన్స్ మంగళవారం బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థుల కోసం కస్తూరి ఫౌండషన్ చేసే సేవా కార్యక్రమాల పట్ల హర్షణీయం వ్యక్తం చేశారు. విద్యార్థులు శ్రద్దగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి వారి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,గంగోరిగూడం గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు.మేము అడిగిన వెంటనే స్పందించి మా గ్రామానికి మెటీరియల్ పంపించిన కస్తూరి శ్రీచరణ్‌కు ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి , వీరమళ్ల కార్తిక్ గౌడ్ కొప్పు రామకృష్ణ , ఉపాధ్యాయులు లింగయ్య, జనగాం నరసింహ, జనగాం సత్తిష్, జనగాం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డిండిలిఫ్ట్ ఇరిగేషన్, సింగరాజుపల్లి ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి




ప్రజాపక్షం/డిండి : డిండి లిఫ్ట్ ఇరిగేషన్, సింగరాజుపల్లి ప్రాజెక్టు పనులు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారిలు అన్నారు. మంగళవారం మండలంలోని తౌక్లాపూర్, సేశాయికుంట గ్రామాల్లో నిర్వహించిన శాఖ సమావేశాల్లో వారు మాట్లాడారు. మండలంలోని డిండి లిఫ్ట్ ఇరిగేషన్ సింగరాజుపల్లి ప్రాజెక్టులను పూర్తి చేసి మండల రైతాంగానికి తాగు, సాగునీరు అందించాలని అన్నారు. ప్రాజెక్టు కింద ఉన్నటువంటి తూములన్నింటిని మరమత్తులు చేయించి నీటి వృధాను అరికట్టి రైతులకు రెండు పంటలకు నీరు అందించాలని అన్నారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన ప్రతి ఒక్క రైతుకి రైతు రుణమాఫీ అమలు చేయాలని అన్నారు. పార్టీని బలోపేతం చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే విధంగా సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దీన్, మండల కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, శ్రీనయ్య, వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, గ్రామశాఖ కార్యదర్శులు చక్రి, తిరుపతయ్య, హనుమంతు, వెంకటయ్య, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, శ్రీను, అలయ్య, మధుకర్, నరేష్, లచ్చయ్య, మల్లేష్, గోపాల్, సత్తయ్య, రాములమ్మ, అనిత, వెంకటమ్మ, జ్యోతి, స్రవంతి, అంజమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.

## కామేపల్లి నవీన్ మృతి తీరనిలోటు



ప్రజాపక్షం/డిండి : అఖిల భారత యువజన సమాఖ్య డిండి మండల కార్యదర్శి గోనకోల్ గ్రామవాసి కామేపల్లి నవీన్ అనారోగ్యం కారణంగా మృతి చెందడం బాధాకరం అని నవీన్ మృతి కుటుంబానికి , పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం గోనకోల్ గ్రామంలో నవీన్ ఇంటి వద్ద ఆయన పార్థివ దేహంపై ఎర్రజెండాను కప్పి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. చిన్నతనం నుండే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విద్యార్థి, యువజన సంఘాల్లో క్రియాశీలకంగా పనిచేసిన నవీన్ మృతి ఉద్యమానికి కుటుంబానికి తీరని లోటు అని ఈ సందర్భంగా నవీన్‌కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళు అర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, మండల కార్యదర్శి కనకాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సహాయ కార్యదర్శి శైలేష్, మండల కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్, చక్రి, పర్వతాలు, ప్రేమయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్గూరి బిక్షంరెడ్డి మృతి బాధాకరం

### మాజీ ఎంఎల్‌ఏ రవీంద్ర కుమార్



ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామానికి చెందిన ఎల్గూరి బిక్షం రెడ్డి మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ ,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రామవత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం భీమనపల్లిలో బిక్షం రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిక్షం రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి,మునగాల అంజిరెడ్డి,మాద సుధాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ మల్లయ్య, నరసింహ, బొడ్డుపల్లి కృష్ణ,రామవత్ తులసీరామ్,వడ్త బాలు తదితరులు ఉన్నారు.

## ఎల్లమ్మతల్లికి బోనాలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డులో గల ఎల్లమ్మతల్లికి ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో ఆనవాయితీగా చేసే యల్లమ్మతల్లి బోనాల వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో బుట్టలతో బోనాలతో ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ జక్కుల వీరయ్య మాట్లాడుతూ ప్రజలందరికి సుఖసంతోషాలతో,పాడిపంటలతో చల్లగా చూడాలని బోనాలు చెల్లిస్తారన్నారు. కార్యక్రమంలో భక్తులు వర్ధనమ్మ,గురుప్రసాద్,లక్ష్మణ్, జక్కుల నరేష్, వెంకన్న, వీరబాబు, నాగమ్మ పాల్గొన్నారు.

# కార్మికులు విధిగా ఇన్సూరెన్స్ తీసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రతి భవన కార్మికులు విధిగా ఇన్సూరెన్స్, యూనియన్ గుర్తింపు కార్డులను విధిగా తీసుకోవాలని డివిజన్ తాపీ పనివారుల సంఘం అధ్యక్షుడు వల్దాస్ రెబల్ శ్రీను అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సూతారి మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ప్రమాదం జరిగిన సమయలో ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంటుందన్నారు. లెబర్ కార్డుతో పాటు సంఘం నుండి గుర్తింపు కార్డును తీసుకుంటే ప్రమా దం జరిగినప్పుడు ప్రభుత్వంతో పాటు సంఘం ఆదుకునే అవకాశం ఉందన్నారు. డివిజ న్‌లోని బిల్డర్లు స్థానిక కార్మికులకు పనులు ఇవ్వకుండా బిహార్ కార్మికులు తీసుకవచ్చి పనులు చేయించుకుంటున్నారన్నారు. బిల్డర్లు స్థానిక కార్మికులకే పనులు ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తి నగేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, ఇరుగుదిండ్ల అంజయ్య, కుంచం రవి, భిక్షం గౌడ్, సైదులు, నాగయ్య, డానియల్, నరసింహా, శ్రీనివాస్ రెడ్డి, ఇమాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చామల జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే మందుల సామేల్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, నాయకులు సుంకరి జనార్ధన్, జుమ్మిలాల్ నాయక్, కందుకూరి అంబేద్కర్, పిఎసిఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, మూల అశోక్ రెడ్డి, కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, నవీన్, పాల్గొన్నారు.

## సమస్యలు టిఎస్ పిఆర్‌టియూతోనే సాధ్యం



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఉపాధ్యాయుల సమస్యలు టీఎస్ పీఆర్‌టీయూతోనే సాధ్యమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని బకల్‌వాడి జడ్పీహైస్కూల్‌లోని ఉపాధ్యాయులకు ఆయన సంఘం సభ్యత్వాన్ని అందచేసి మాట్లాడారు. ఇటీవల జరిగిన బదిలీలు, పదోన్నతుల విషయంలో పీఆర్‌టీయూ చేసిన కృషి ఎనలేనిదన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీ సాధించేందుకు పీఆర్‌టీయూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, భిక్షం గౌడ్, నర్సింహారెడ్డి, గుడిపాటి కోటయ్య, నర్సింహా నాయక్, లక్ష్మణ్‌నాయక్, మేకల జాన్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మితసభర్వాల్‌ను అనర్హురాలిగా ప్రకటించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** వికలాంగులను కించపరిచేలా మాట్లాడిన ఐఎఎస్ అధికారిణి స్మిత సభర్వాల్‌ను ప్రభుత్వం అనర్హురాలిగా ప్రకటించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అర్వపల్లి లింగయ్య, వీరబోయిన వెంకన్నలు డిమాండ్ చేశారు. ఐఎఎస్‌కు వికలాంగులు అనర్హులంటూ ఆమె చేసిన వాఖ్యలను నిరసిస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా పని చేసిన స్మితసభర్వాల్ వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ఐక్యరాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం 2016 ఆర్‌పిడబ్ల్యూడి చట్టంలో పేర్కొన్న సమానత్వం, వికలాంగుల పట్ల వివక్షతకు పూర్తిగా భిన్నమైందన్నారు. ఉద్దేశ్యపూర్వకంగానే ఆమె వికలాంగులను కించపరిచిందన్నారు. ఆమెపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు సిరంశెట్టి రామారావు, రమేష్, వెంకట్, వనిత, పాల్గొన్నారు.

# జనరల్ ఆసుపత్రి అభివృద్ధికి కృషి



## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రజలకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిహ్మాల దృష్టికి తీసుకెళ్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. మంగ ళవారం జిల్లా జనరల్ ఆసుపత్రిలని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డితో కలిసి ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుండడంతో తుంగతుర్తి, నకిరేకల్, కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాల నుండి ప్రజలు ఇక్కడికి వస్తున్నారని, ప్రస్తుతం ఆసుపత్రిలో 650 బెడ్స్ ఉండగా దాని ని వెయ్యి బెడ్స్‌కు పెంచే విధంగా సిఎం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు అంజద్ అలీ, వైద్యులు డాక్టర్ జనార్ధన్, డాక్టర్ నర్సింహ్మా మందుగుల, డాక్టర్ సంధ్య, సిబ్బంది ఉన్నారు.

# డిసిసిబి బలోపేతానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** జిల్లాలో సహకారం బ్యాంక్‌ల బలోపేతం కోసం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా బ్యాంకు అధికారులు పనిచేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం డిసిసిబి బ్యాంక్‌లో బ్రాంచి మేనేజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డిసిసిబిలో సుమారు వేయి కోట్లు, రేండు వేల కోట్ల ఋణల టార్గెట్ ను సాధించాలన్నారు.అందుకోసం మూడు వేల కోట్లు నిర్దేశించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకులలో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణమే వసూలు చేయాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి ప్రకటించిన 2 లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో డిసిసిబి ద్వారా రైతన్నకి ఎంతో మేలు జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ సిబ్బందిని ప్రభుత్వం వెంటనే బదిలీ చేయాలి



**ప్రజాపక్షం/దేవరకొండ :** 16 సంవత్సరాల నుండి కస్తూర్బా ఎస్ఓలు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎలాంటి స్థాన చలనం లేకుండా ఒకే ప్రాంతంలో ఎస్ఓలుగా బాద్యతలు చేపట్టడం కారణంగా అక్రమాలకు పాల్పడుతున్నారని తక్షణమే బదిలీలు చేయాలని యూఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ ఆర్డివో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు సౌభన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలలో సుమారుగా 16 సంవత్సరాల నుండి ఎస్ఓలు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎలాంటి స్థాన చలనం లేకుండా ఒకే ప్రాంతంలో ఎస్ఓలుగా బాధ్యతలు చేపడుతున్నారని, దాదాపుగా అన్ని ప్రభుత్వ శాఖలలో స్థాన చలనం జరుగుతుండగా కస్తూర్బాలో ఎస్ఓలుగా పనిచేస్తున్న వారి స్థానాలపై మాట్లాడే నాధుడే కరువయ్యారని ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టి కస్తూర్బాలను ప్రక్షాలన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌ఎఫ్ఐ నాయకులు నితిన్, బానుప్రకాష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

## ప్రమాదంలో సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ మృతి



**ప్రజాపక్షం/కోదాడ :** ద్విచ్రక వాహానాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ బైపాస్ 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని అంబేద్కర్‌కాలనీకి చెందిన చింతా రాజు (23) సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. పట్టణంలోని ఉత్తమ్‌పద్మావతి కాలనీలో తన సొంత ఇల్లు నిర్మించుకుంటున్న క్రమంలో ఇంటికి వాటర్ కొట్టేందుకు వెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి గాంధీనగర్‌కువస్తున్న క్రమంలో హైదరాబాద్‌నుండి విజయవాడ వెళ్తున్న కారు వెనుక నుండి ఢీకొట్టడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు.వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రంజిత్‌రెడ్డి తెలిపారు.

# షీటీం, యాంటి డ్రగ్స్‌పై విద్యార్ధులకు అవగాహన



**ప్రజాపక్షం/మోతె:** విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేట షీటీం ఎస్ఐ నీలిమా అన్నారు. జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలతో మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు షీటీం, యాంటి డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు త మకు ఉన్న సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకరావాలన్నారు. జిల్లాలో మత్తుపదార్థాలు, గంజాయిని నిర్మూలనకు పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు తెలిపారు. సైబర్ మోసాలపై 1930, వేధిపులు జరిగితే విద్యార్థులు 100కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీటిం ఎఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్లారెడ్డి, భరోసా సెంటర్ సిబ్బంది మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేస్తే కేసులు నమోదు

**ప్రజాపక్షం/అనంతగిరి:**సోషల్ మీడియా వేదికగా తప్పుడు పోస్టులు పెడుతూ అసత్యప్రచా రాలు,వ్యక్తిగత దూషణలు చేసేవారిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించబోమని కేసలు నమోదు చేస్తామని స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్‌మీడియాలో పోస్టులను, ఫోటోలు, వీడియోలను,వాట్సప్ స్టేటస్ ద్వారా ఇతరులను కించపరిచిన ఇతరుల వ్యాఖ్యలను షేర్ చేసే ముందు పరిశీలన చేయాలన్నారు. అది నిజమో కాదో నిర్ధారణ చేసుకోవాలని, వివాదస్పదమైన పోస్టులకు దూరంగా ఉండాలన్నారు.గ్రూప్ అడ్మిన్ కూడా పోస్ట్స్ పరిశీలన చేయాలని సూచించారు.అందరూ కూడా గ్రామాలలో స్నేహపూరిత వాతావరణం కలిగి ఉండాలన్నారు.సోషల్ మీడియాని పోలీస్ శాఖ ప్రతిరోజు పరిశీలిస్తుంది.ప్రతి ఒక్కరు పోస్టు చేసే ముందు ఆలోచించి పోస్ట్ చేయాలని లేని యెడల వారిపై గ్రూప్ అడ్మిన్‌లపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/నడిగూడెం:** సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మండలంలోని రా మాపురం గ్రామానికి చెందిన మేడం అరుణ కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి హనుమంతరావు పరామర్శించారు. అరుణ కుటుంబ సభ్యులు తమకు వారసత్వంగా రెండు ఎకరాల 20గుంటల భూమి ఉం డగా సమీ ప రైతు ఆక్రమించుకున్నారని ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని విహెచ్‌కు మొరపెట్టుకున్నారు. హనుమంతరావు స్థానిక తహసీల్దార్ హేమామాలిని, ఆర్ఐ గోపికృష్ణ, స్థానిక పోలీసులతో ఫోన్‌లో మా ట్లాడారు. మే డం అరుణకు న్యాయం చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**ప్రజాపక్షం/చందంపేట :** మంగళవారం బిజెపి చందంపేట, నేరేడుగొమ్ము మండల కార్యవర్గ సమావేశం పోలేపల్లి స్టేజ్ వద్ద జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా హామీలను విస్మరించిందని అన్నారు. ఆరు గ్యారంటీలు 90 రోజుల్లో అమలు చేస్తామని ఇప్పటి వరకు చేయలేదని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఆంక్షలు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం గ్రూప్స్ పోస్టులు పెంచి, నిరుద్యోగ క్యాలెండర్ ఇవ్వని హామీలు గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. హామీల అమలుకు బిజెపి కార్యకర్తలు ప్రశ్నించాలని నెరవేర్చే వరకు పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్, మండల అధ్యక్షులు ఆంజనేయులు, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, కొండల్, హన్మంత్, సంతోష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పరిరక్షణ మహార్యాలీ జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** చేనేత పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో రేపు జరగబోయే చేనేత పరిరక్షణ మహా ర్యాలీని జయప్రదం చేయాలని ఆ వేదిక నాయకులు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈర్యాలిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ చేనేత ఉన్నత అధికారులు, మన చేనేత ప్రముఖ వ్యాపారులు పాల్గొని చేనేత వర్గాలకు మనోధైర్యం కలిగించి పరిశ్రమ మనుగ డకు చేయూత అందించాలని కోరారు. నేతన్న విగ్రహం నుండి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వరకు సాగే భారీ ర్యాలి ఉంటుందని తెలిపారు. అనంతరం కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అధ్యక్షుడు భారత లవ కుమా ర్, గౌరవ అధ్యక్షులు కర్నాటి బాలరాజ్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, చేనేత కార్మిక చీరల ఉత్పత్తిదారుల సంఘం ఉపాధ్యక్షులు పాలాది యాదగిరి,చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, జిల్లా అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం, పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

### మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/భువనగిరి:** మహిళలు ఆర్థికంగా ఎదుగాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంపై మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ క్యాంటీన్, ఈవెంట్ మేనేజ్మెంట్, గృహ సేవకి, కోల్ స్టోరేజ్, క్యాటరింగ్ సర్వీసెస్ తోపాటు ఇతర సర్వీస్ల గురించి తెలియజేశారు. ఈ మున్సిపల్ కమీషనర్ రామానుజులా రెడ్డి మహిళలు అధికారులు పాల్గొన్నారు.

# బోధన చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణ ధరణ పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను సూచించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన హెల్ప్ డెస్కను పరిశీలించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల మార్పులు, చెర్పులను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. మోతె ఎంపిడిఓ హరిసింగ్ నాయక్, తహసీల్దార్ సంఘమిత్ర, మెడికల్ అధికారి నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి 5వేల కోట్ల కేటాయించాలి

### బోలగాని జయరాములు కెజీకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు




**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 50 లక్షల గౌడ గీత కార్మిక కుటుంబాల సంక్షేమానికి రూ.5000 కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ అధ్యక్షతన మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జయరాములు మాట్లాడుతూ ప్రభుత్వాలు కల్లుగీత గౌడ కుటుంబాలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని మాటల వరకే వారి ప్రకటనలను పరిమితమైతున్నాయని నిర్దిష్టంగా ప్రణాళిక బద్ధంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు పనిచేస్తలేవని విమర్శించారు. ప్రభుత్వాలను మార్చిన చరిత్ర గౌడ కల్లుగీత కార్మికులకు ఉన్నదని గత ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందున గీత కార్మికుల ఆగ్రహానికి గురి కావాల్సి వచ్చిందని ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రతి గీతా కార్మికుడికి మోటార్ బైక్‌లు ఇవ్వాలని, ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి ఇవ్వాలని. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల గురవుతున్న గీత కార్మికుల ఎక్స్ గ్రేషియాలను ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షలుపెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు మల్లేశం, మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ, మండల ప్రధాన కార్యదర్శి పరకాల అంజయ్య, మండల కోశాధికారి పంజాల నరసయ్య, మండల నాయ కులు నాతి రాజు, పంజాల సత్తయ్య, కూరెళ్ళ సుభాష్, కోల రాములు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గ ప్రజల క్షేమమే పరమావధిగా పనిచేయాలి



### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** నియోజకవర్గ ప్రజల క్షేమమే పరమావధిగా పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. హైదరాబాదులోని తన నివాసంలో మంగళవారం ముక్తాపూర్ గ్రామానికి చెందిన మట్టిపల్లి భాగ్యలక్ష్మి కి ముందస్తు ఆరోగ్య ఖర్చుల మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని ఆయన బాధిత కుటుంభానికి అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ మండలంలో చేయవలసిన పలు అభివృద్ధి పనులూ గౌరెల్లి భద్రాచలం రోడ్డు భూనిర్వసితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్ కొండమడుగు ఎల్లస్వామి, ఒకటవ వార్డ్ అధ్యక్షుడు నార్లకంటి రామ్ రెడ్డి, రెండవ వార్డ్ అధ్యక్షులు ఇట్టమోని మహేష్, సప్పిడి చంద్ర శేఖర్ రెడ్డి, ఇట్టమోని నరేందర్, బండారు శేఖర్ రెడ్డి, గోదాసు శ్రీశైలం, సిద్దగోని మహేష్, బండారు బాల్ రెడ్డి, శ్రీశైలం, బద్దం రాజు, ఒంట్టేదు యల్లయ్య, నాగేల్లి శేఖర్ లు పాల్గొన్నారు.

## కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో రుణాలు రుణమాఫీ చేయాలి

### కుంభం అనిల్ కుమార్ రెడ్డికి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ వినతి



**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ఋణ మాఫీని పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పంట ఋణం తీసుకున్న రైతులకు కూడా వర్తింపజేసి సహకరించాలని కోరుతూ మంగళవారం ఆ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎమ్మెల్యేతో పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 10శాఖలుగా విస్తరించిందని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన రైతు రుణ మాఫీకో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులను అందులో చేర్చలేదు, కానీ భూమి ఉండి పంట రుణం పొందిన రైతులందరికి ఋణ మాఫీ వర్తిస్తుందని తెలిపారని, ప్రస్తుతము మా బ్యాంకు నుండి పంట రుణం పొంది రుణమాఫీకి అర్హత కలిగిన రైతుల సంఖ్య 95 మంది ఉన్నారని మొత్తం రూ.66.24135 లక్షలు రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, రైతు రుణ మాఫీ నిమిత్తం తమ విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రుణమాఫీ అందేవిదంగా సహాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్,డైరెక్టర్ ఎల్ల స్వామి, సీనియర్ నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి,బండారు ప్రకాష్ రెడ్డి,గుండు ఉప్పలయ్య, కీర్తి సంజు సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, ఆయన వెంట ఉన్నారు.

## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మోటకొండూరు:** ఫోటో ఎక్స్‌పో వాల్ పోస్టర్‌ను ఫోటో గ్రాఫర్స్ జిల్లా అధ్య క్షుడు బీమిడి మాధవరెడ్డి మండల కేంద్రంలో స్థానిక ఎస్సై ఎస్ పాండు, ఫోటోగ్రాఫర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు లోడే చంద్రశేఖర్‌తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో అండ్ వీడియో సంక్షేమ సంఘం ఆధ్వర్య ంలో ఈ నెల 26, 27, 28వ తేదీల్లో ఎల్బీనగర్ లోని కేబిఆర్ కన్వెన్షన్‌లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పోను ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫోటోగ్రఫీలో నూతన ఆవిష్కరణలను అదేవిధంగా వాటి వాడకాన్ని ఎక్స్‌పో ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు అప్పల రెడ్డి, జిల్లా ఫోటోగ్రాఫర్స్ ప్రధాన కార్యదర్శి రెడ్డిగాడి రాము, మండల ప్రధాన కార్యదర్శి మానెగల్ల విక్రమ్ ముదిరాజ్, ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు భూమండ్ల శివ కుమార్, బొజ్జ శంకర్, వడ్డెబోయిన శ్రీనివాస్, మానేగళ్ళ శశి, ఆడెపు సూర్య కుమార్, మామిడాల చింటూ, మాటూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో మునిగి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** చెరువులో పడి మునిగిపోయి వ్యక్తి మృతి చెందిన సంఘటన యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పెద్దగూడెం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మృతుడు పెద్దగూడెం గ్రామానికి చెందిన శ్రీరాం పోశయ్య(70) తండ్రి పరుశరాం ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. వృత్తి రిత్యా చేపలు పట్టేందుకు సోమవారం పెద్దగూడెం చెరువులోకి వెళ్ళాడు. సాయంత్రం అయినా కూడా తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు చెరువులో గాలించారు. చెరువులో పడి మునిగిపోయి ఉన్న వ్యక్తి శవం మంగళవారం లభ్యమైంది. మృతికి గల కారణం చెరువులో ప్రమాదవశాత్తు పడిపోవడమేనని భావిస్తున్నారు. విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియగానే తెలుపగానే ఎస్సై భాస్కర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి శవ పరీక్ష నిమిత్తం భువనగిరిలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయంను సందర్శించిన గ్రంథాలయ చైర్మన్



**ప్రజాపక్షం/భువనగిరి:** పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కేంద్రంను మంగళవారం తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ సందర్శించారు. గ్రంథాలయ విద్యార్థులతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలను తెలుసుకోని వాటిని త్వరలోనే తీరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ సుదీర్, కౌన్సిలర్ సలావుద్దీన్, శెట్టి బాలయ్య, అవేస్ చిస్టీ, మజర్, అతహర్, తయార్, సాయి కిరణ్, స్వామి పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండలంలోని లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో పనుమటి రామ నర్సమ్మ మరణించగా సోమవారం కుటుంబానికి ప్రగాడా సానుభూతి తెలుపుతూ, రజక సంఘ అధ్యక్షులు అక్కెనపల్లి నర్సయ్య,కుటుంబంనాకి, పదివేలఆర్థిక సహాయం చేయడం జరిగింది.

# ఘనంగా చామల కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/మోటకొండూరు:** భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిరబోయిన మల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గిరబోయిన మల్కయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనంతుల ఎల్లా రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు రేగు చంద్రశేఖర్ ముదిరాజ్, సంఘం మండల అధ్యక్షులు భువనగిరి ఎల్లయ్య, యూత్ జిల్లా నాయకులు జంపాలా నాగ చందర్, కాంబోజు నాగరాజు, భూమండ్ల బంగారి, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి రేగు రమేష్, సినియర్ నాయకులు బీరకాయల యదగిరి, గాజుల వెంకటేష్ గౌడ్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంబోజు పరశురాములు, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బాల్ద రాజు, వంగ శివ కుమార్, పాల్గొన్నారు.

**రామన్నపేట:** భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్



రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్‌చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంపిణి చేశార. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జమీరొద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు గోదాసు పృద్వీరాజ్, ఆకవరపు మధుబాబు, నాసర్,రేహాన్, అక్రమ్, రాయని రమేష్, అబ్రహం, సాల్వేరు లింగం, సుధాకర్, కొమ్ము శేఖర్, నరసింహా, గురుకు శివ, సత్యప్రకాశ్, రిజ్వాన్, లవణం సాయి, అజార్, కేశవ్‌దాస్ ఉదయ్, సాయి, సలీం, కృష్ణ, రవీందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిలో:** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల



కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కార్యకర్త నుంచి ఎదిగిన చమాల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా ఎన్నికవ్వడం కార్యకర్తల కృషిగా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు తగిన గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రత్న రాజశేఖర్ పిన్నింటి బలరాం రెడ్డి, రాముల నాయక్ శివ వారాల శేఖర్ రెడ్డి, సర్వేశం, పాలడుగు శేఖర్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరులో:** టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, టపాకాయలు కాల్చి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తూ, ఎన్నో రాష్ట్రాలకు ఇన్చార్జిగా పనిచేసేసి అగ్ర నాయకత్వం దృష్టిలో పడి నేడు భువనగిరి ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్ కుమార్ రెడ్డి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లంబట్ల రవీందర్రావు, నిమ్మనగోటి జోజి, గూడెపు పాండు, మత్యాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, ముస్కు బిక్షం రెడ్డి, మెడబోయిన శ్రీను, మంద రామచంద్రు, మహిళ నాయకురాలు పనుమటి దుర్గ, రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో:**భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపీ చామల కిరణ్ కు మార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బీబీనగర్ టోల్గేట్ వే బ్రిడ్జి పై కేసు నమోదు



**ప్రజాపక్షం/యాదాద్రి :** బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద ఉన్న కాంటాలో అవకతవకలు జరుగుతున్నాయని తెలంగాణ స్టేట్ లారీ వెల్ఫేర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం జిల్లా మెట్రాలజీ అధికారి వెంకటేశ్వర్లు కాంటాను తనిఖీ చేసి అవకతవకలు జరుగుతున్నాయని గుర్తించి కేసు నమోదు చేసినట్లు అధికారి తెలిపారు. తదుపరి పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ కాంటాలో సుమారు నాలుగు టన్నుల మేరకు ఎక్కువగా చూపిస్తూ లారీ యజమానులను తీవ్రంగా నష్ట పరిచిందని ఆవేదన చెందారు. ఇటీవల నిబంధనల ప్రకారం ఇసుక రీచ్‌ల నుండి లారీల లోడుతో వెళ్తున్న ఓ 12 లారీలను శుక్ర వారం బీబీనగర్ టోల్గేట్ వద్ద అధికారులు తనిఖీలు నిర్వహించి ఈ కాంటాపై తూకం వేయగా ఈ కాంటాలో అవకతవకలూ ఉన్నాయి. ఈ కాంటాలో తూకం వద్దు అంటూ డ్రైవర్లు యజమానులు అధికారులతో మొరపెట్టుకున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తిస్తే డ్రైవర్లను యజమానులపై కేసులు నమోదు చేస్తామని బెదిరిస్తూ అదే కాంటాపై తూకం వేసి లారీలపై కేసు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు లారీ యజమానులకు న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ అడ్డా కాసుల మహేష్ గౌడ్, సంతోష్ యాదవ్, ముక్కర్ల స్వామి, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్నెస్ లేని బస్సులు నడిపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ఫిట్నెస్ లేని బస్సులనూ నడిపిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్ర ధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆర్టీవోకి వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మోత్కూర్, చౌటుప్పల్, వలిగొండ, తుర్కపల్లిలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటినుండి అనేక ప్రైవేట్ పాఠశాలల బస్సులు ప్రమాదాలకు గురై విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు కళ్యాణ్, హరికృష పాల్గొన్నారు.

## రైతులకు రుణాలు రెన్యువల్ చేయాలి : జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం /యాదగిరిగుట్ట:** రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు రెన్యువల్ జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే బ్యాంకు, వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపిజివిబి బ్యాంకులను ఆయన ఆకస్మికంగా సందర్శించి రైతు రుణ మాఫీ, రెన్యువల్ ప్రక్రియలను పరిశీలించారు. రుణ మాఫీ అయిన రైతులు తిరిగి రెన్యువల్ చేయించుకున్నారా లేదా అని వివరాలు తెలుసుకున్నారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయించి పంటల సాగు కోసం రుణాలు మంజూరు చేయించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు గ్రామసభల ఏర్పాటుతో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన రుణమాఫీ కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. వారు తీసుకున్న ఋణం, మాఫీ అయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి తిరిగి రుణాలు అందించడం ద్వారా రైతాంగానికి చాలా మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, అధికారులు ఉన్నారు.

## యాదాద్రిలో జరిగే ఉత్సవాలకు కళాకారులను అనుమతించాలి




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యాదాద్రి దేవాలయంలో జరిగే ఉత్సవాలకు గ్రామీణ కళాకారులకు అనుమతించాలని ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అన్నారు. తెలంగాణ ప్రజానాట్య మండలి విస్తృత సమితి సభ్యుల సమావేశం భువనగిరిలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో భుషపాక నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చెక్క వెంకటేష్ మాట్లాడుతూ గ్రామీణ కళాకారులు కళావృత్తులపై ఆధారపడిన నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జిల్లాలోని పలు గ్రామాలలో కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కోలాట బృందాలు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. వివిధ వాణిజ్య బ్యాంకులలో కళాకారులకు ఉపాధి రుణాలు ఇవ్వాలని అన్నారు. అర్హులైన కళాకారులకు రూ.5000 పెన్షన్స్ మంజూరు చేయాలని, ఇంటి నివేశన స్థలాలు కొత్త ఇండ్లు మంజూరు చెయ్యాలి, కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ప్రజా నాట్య మండలి నాయకులు పోతు ప్రవీణ్, పిట్టల శంకర్, కట్ల యాదగిరి, రాజప్ప, సోమ నరసయ్య, రాములు చౌదరి, జోగి స్వామి, సరిత, భాగ్యమ్మ, నరసమ్మ, అండాలు, మహేంద్ర, ఉమా, కిష్టమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారుడు అరెస్టు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** సూర్యాపేట సర్కిల్ పోలీసులు పెన్‌పహడ్ మండలంలోని సింగారెడ్డిపాలెంలో బోసుకుంటతండ చెరువు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్‌పై అనుమానస్పదంగా వెళ్తున్నా ఒక వ్యక్తిని అరెస్టు చేసి కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను డిఎస్‌పి రవి వెల్లడించారు. ఉదయం 10:30 గంటలకు బోసుకుంటతండ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి పెన్‌పహడ్ వైపు నుండి సూర్యాపేట వైపుకు టీఎస్ 29పి 1868 పల్సర్ బైక్‌పై వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేసేందుకు ప్రయత్నించగా అతను పరారు కాగ, వెంటాడి పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం అతనిని విచారించగా పెన్‌పహడ్ మండలం మాచారం గ్రామమని తన పేరు బొమ్మకంటి గోపి అని చెప్పారు. తన బైక్‌ను తనిఖీ చేయగా పెట్రోల్ ట్యాంక్ కవర్‌లో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన తన స్నేహితుడు గుండు గోపితో కలిసి గత ఆరు నెలలుగా ఆంధ్రా ఒరిస్సా బార్డర్‌లో బాప అనే వ్యక్తి వద్ద కేజీ రూ. 2వేల చొప్పున తీసుకవచ్చి సూర్యాపేటలో విక్రయిస్తున్నట్లు తెలిపారు. అతని నుండి కేజీ గంజాయి, పల్సర్ బైక్, మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈనెల 22నే చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన గోపిని కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు. కేసును చేధించిన పెన్‌పహడ్ ఎస్ఐ రవిందర్, ఎఎస్ఐ వెంకటరత్నం, పోలీసులు ప్రవీణ్, లింగరాజు, రామాంజనేయులును అభినందించారు. రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.